# వంచిత

'సరసా'



"సరోజా వెళ్ళొస్తాను"- అంటూ వెనుదిరిగి భార్య వైపు చూసి "టాటా" చేస్తూ నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు రవి. హుందాగా నడుస్తూ పోతున్న భర్త నడకనే చూస్తూ అలాగే నిలబడి పోయింది సరోజ. రవి వీధి మలుపు తిరిగినా దృష్టి మరల్చకుండా చూస్తున్న ఆమెను "గోపి" కేక హెచ్చరిక చేసింది.

గోపి అప్పుడే లేస్తున్నాడు కాబోలు, వాణ్ణి తీసుకెళ్ళి స్నానం చేయించి బట్టలు వేసింది, గోపీ ఆలస్యంగా లేస్తాడని తలచి పాలు పొయ్యి మీదే వుంచింది. వేడిగా వుండాలని, దాన్నికాస్త చల్లగా చేసి వాడికిచ్చి' మారాం చేస్తాడని, ఆడుకుందికి బొమ్మలు ముందర వేసి, ఒక్కసారి ఇల్లంతా కలియజూస్తూ వాడి ప్రక్కనే కూర్చుంది.

రంగు రంగుల బొమ్మల్ని చూసి సంతోషిస్తూ, వాటిని ఇచ్చిన అమ్మను ఆనందంతో చూస్తూ, చెప్పలేక, ఏదో చెప్పబోతూ మురిసి పోతున్నాడు గోపి. పిల్లవాడి వదనంలో విరిసిన ఆనందాన్ని చూసి తల్లి హృదయం పరవశించింది. అమాంతం ఎత్తుగొని ముద్దుల వర్షం కురిపించింది.

అటు సర్వస్వం ఆమెకోసం అర్పించే భర్త- యిటు హృదయాన్ని రంజింపచేస్తూ ముద్దులొలికె తనయుడు —

"ఈ జీవితాన్ని యిలా సుఖంగా సాగిపోయేటట్టు చూస్తే చాలు భగవాన్ ఇంకేమీ కోరను" అని అనుకున్నది.

జరిగిన సంఘటనలు తలచుకొనేసరికి - ఏదో భీతి, దిగులూ ఆవరించాయి. ఆశల వెనక అసంతృప్తిఅనే చీకటిలోనే చిన్న వెలుగు చూపించాడు భగవంతుడు, ఒక్కసారి మోసగించాడు కాని ఎన్నిసార్లయినా అలా చేయడానికి ఆ దేవునికి మాత్రం కనికరం, హృదయం లేదా ? వంచన చేసేదే వాని పనైతే మనుషులు ఎప్పుడో వాణ్ణి మరచి పోయేవారేమో !

ఆలోచనల పరిధిలో చిక్కుకున్న సరోజను, దేవుని గదినుండి వచ్చిన శ్రీనివాసయ్య.

'రవి వెళ్లాడా ?" అన్న మాటలు మేల్కొల్పాయి.

"ఊఁ...వెళ్లారు" అని చెప్పి గోపి చిందర వందరగా పడవేసిన వస్తువులను సర్దడం ప్రారంభించింది.

"ఇవాళకు వారంరోజులయింది...సమ్మె చేస్తూయింతవరకూ తేలలేదు...రవి చూస్తే వీళ్ళందరికి నాయకుడాయె ! .... ఏమవుతుందో ఏమో నాకు భయంగా వుందమ్మా, ఎందుకు మనకీ సమ్మెలు అవీ అంటే వినిపించుకోడు కదా !" అని నిట్టూరుస్తూ అన్నాడు.

"మనం చెప్పేదేముంది ? ఆయనకు తెలియదా న్యాయమయినహక్కులకోసం పోరాడాలి అంటారు ఏమయినా అంతే-అయినా మీరొకసారి అక్కడకు వెళ్ళి చూసిరాండి..."అని చెప్పినది-గాని-సమ్మె అనగానే ఆమె గుండెలదిరిపోయినాయి, తన భర్త సమ్మెలన్నా, మీటింగులన్నా ముందడుగు వేస్తారు-తనకు మాత్రం-ఏదో అనర్థమయి మునిగి పోయిన భావన మనసంతా ఆవరించి కంగారుపడిపోయింది.

తొందరగా మామగారిని పంపించి ఆలోచిస్తూ కూర్చుంది.

రాక్షసిలా పెరిగి వికారంగా కనబడుతున్న మర్రి చెట్టు ఆమె హృదయాన్ని మరింత భయపరచింది. రాత్రివేళ దాన్నిచూస్తే ఎవరైనా భయపడవలసినదే దాని బోదెలు రాక్షసుడి బాహువుల్లా చుట్టూ ముసిరిన కొమ్మలు, పెద్దగావీచినగాలికి చిందరవందరగా రేగిన దయ్యపు తలలా అగుపించింది. మరి చూడ లేక పోయింది.

ఏవో అవ్యక్తమైన ఆలోచనలు మనసులోకి ప్రవేశించి - భయంకరమైన ఓ ఊహకి తట్టుకో లేకపోయింది.

సూర్యుడి వాడి కిరణాలు ప్రపంచాన్ని దహిస్తున్నాయి.

'ఈ పాటికే వాళ్ళ సమ్మెలో పాల్గొనివుంటారు ... కలహం ప్రారంభ మవుతుంది ... పోలీసులు - లాఠీఛార్జిలు ... అదుగో - ఏవో విచిత్ర శబ్దాలు, వెర్రికూతలు...అయ్యో...అతను కూడా వున్నారు ... అదుగో - దెబ్బలు ...ఎవరో అరచి పడి పోయారు ... ఏమిటా గావుకేకలు ? చెవులను చిల్లులు గొట్టేలా...అమ్మో ! నిజంగా వారే...' అని కెవ్వున అరచింది సరోజ ... మళ్ళీ తెలివి తెచ్చుగొని. తన వెర్రి ఆలోచనలకు భయంతో నవ్వుకుంది. గబగబా ఇంట్లోకి పరుగు దీసింది —

ఎదురుగా మావయ్య, రవి కలిసి వస్తున్నారు - "సమ్మె విజయవంత మయింది. మా కోర్కెలను కంపెనీవారు ఒప్పుకున్నారు సరోజా !" అంటూ

అనందంతో అంటున్నాడు.

నిబ్బరంగా ఊపిరి పీల్చుకొన్నది సరోజ.

కాని - అంతలోనే, అకస్మాత్తుగా ...

"అమ్మా ..." అన్న బాధతో నిండిన అరుపులు వినిపించాయి లోపలి నుండి - అవి గోపి గొంతుక.

అప్పుడే ఇంట్లోకి అడుగుపెట్టిన రవి, శ్రీనివాసయ్య - ఒక్క క్షణం స్తబ్దుగా ఆగిపోయారు: వెంటనే ముగ్గురూ పరుగులెత్తారు వంటింట్లోకి తొందర్గాను.

ఇంకేముంది. ఆ వేళకే బట్టలతో సహా కాలి పోతున్న గోపి! మంటలు! మంటలు!! ఆ మధ్య కాలిపోతూ గోపి! ఆ దృశ్యాన్ని చూడలేక సరోజ అక్కడే సొమ్మసిల్లి పడిపోయింది.

గోపీ కూడా అగ్నితాకిడికి తట్టుకోలేక క్రిందపడి పోయాడు.

ఆ మంటలు ఆర్పడానికి శ్రీనివాసయ్య, రవీ, యిద్దరూ చేసిన ప్రయత్నం నిష్ఫలమయింది. గోపి శరీరం నల్లగా కమిలిపోయింది. మంటలు ఆరే సరికి గోపీకి తెలివిరాలేదు. డాక్టరును తీసుకురావడానికి శ్రీనివాసయ్య వెళ్లాడు.

రవికి సంశయమేసి చూశాడు. ఊపిరి ఆడటం లేదు. శరీరం అప్పటి కప్పుడే చల్లబడిపోయింది.

సొమ్మసిల్లిన సరోజ మెల్లగా తెప్పరిల్లి లేచి చూసేసరికి ఆవిడకి మొహం చూపడానికి మనస్కరించక నీళ్ళునిండిన నయనాలతో తలవంచుకున్నాడు రవి.

"బాబూ" అంటూ కేకవేసి దహించిపోయిన గోపీ నెత్తురుని గుండెలకు హత్తుకుంది.

"నీ కోసమే బ్రతకాలని వున్నాను... నీవు వెళ్ళిపోయావా బాబూ!... మునుపటి జన్మలో ఏ పాపం చేసి పుట్టాను.... అని రోదిస్తూ తలను గోడకు వేసి బ్రద్దలయ్యేలా కొట్టుకుంది.

"నిన్ను విడిచి ఎలా వుండగలను గోపీ" అని దుఃఖంతో బాధతో శోకిస్తున్న సరోజమాటలకు రవి కదలిపోయాడు, శోకంతో, భారంగా కన్నీళ్లు కారుస్తూనే భార్యను ఓదార్చబోయినాడు.

"ఏమండీ నన్ను క్షమిస్తారా... ఏవో ఆలోచనలలో... గోపీని నేనే వంటింటిలో అశ్రద్ధగా వదిలేసి వచ్చాను... దీనికి నేనే కారణం!" అని అంటూ అతడి కాళ్ళపై పడింది.

రవి గుండె లవిసిపోయాయి, హృదయం వికలమయినది

"ఎవరేమీ చేయలేరు.. ఊరుకో...నీదే నేరం కాదు..." అని సముదాయించి దుఃఖోపశమనం చేయబోయాడు. అతని కంఠం గద్గదికమైంది. వెక్కుతూ అన్న రవీ మాటలకు సరోజహృదయం తేలికపడలేదు.

ఏడ్చిఏడ్చి కళ్ళల్లో నీళ్లు ఇంకి పోయేవరకూ ఏడ్చింది.

డాక్టరుతో శ్రీనివాసయ్య ప్రవేశించాడు.

"ఏం అక్కర్లేదు డాక్టర్...బాబు...అప్పుడే .." అని పలికిన ఆర్తోక్తికి శ్రీనివాసయ్య జరిగినదేదో తెలుసుకుని ఆశ్చర్యంతో, "ఆ! అవునా!..." అని కంగారుగా వెళ్ళి సరోజ చేతుల్లోని గోపిని తీసుకున్నాడు "గోపీ..." అతని కంఠం ఆర్ద్రతతో ఒణికిపోయి - మాటలు గొంతులోనే మిగిలాయి. వెక్కుతూ ఏడుస్తున్నారే గాని వారి నోట మాటలు కరువయ్యాయి.

డాక్టరుకు అదంతా అయోమయంగా తోచింది. శోక దేవతలవలె అగుపించారు. ఆ ముగ్గురూ డాక్టరు కంటికి. ఆ విషాద వాతావరణంలో తను చేసే కర్తవ్యం ఏమీ లేదని తలచి ఒక నిట్టూర్పు విడిచి నిష్క్రమించాడు.

* * *

కాలచక్రం ఎవరి ఇష్టానిష్టాలు పట్టించుకోకుండా తిరుగుతోంది. అనతి కాలంలోనే ఆశ్చర్యకరమయిన మార్పులు ఆమె జీవితంలో జరిగాయి.

తాత్కాలికంగా సమ్మె ఆపుచేయటానికి, కార్మికుల నోరు కట్టడానికి కంపెనీవారు ఒప్పుకున్నట్టే ఒప్పుకున్నా, తరువాత మళ్ళీ పరిస్థితులు విషమించి తిరిగి సమ్మె ప్రారంభమవడంతో అన్నీ తారుమారయినాయి.

రవి కార్మిక నాయకుడుగా "నిరాహారదీక్ష" ప్రారంభించాడు. కార్మికుల హక్కుల కోసం 70 రోజులు నిరాహారదీక్ష చేసి ఆఖరికి "బలి" అయిపోయాడు. ఎవరెంత చెప్పినా విరమించలేదు. వేల కొద్దీ కార్మికులూ ప్రజలూ జయజయ ధ్వానాలు చేస్తూ వుండగా తన అంతిమ యాత్ర సాగించాడు.

* * *

అద్దంలో ప్రతిబింబం సరోజను వెక్కిరించినట్లుంది. సిందూరతిలకంలేని నొసలు. గుంటలు పడి వెలుగు తప్పిపోయిన కళ్లు. పాలిపోయిన కళావిహీనమయిన ముఖం.

"ఎందుకు బ్రతకాలి?... దీనికి అర్థంలేదా?... రుణానుబంధం తీరిపోయాను... ఏ పాపం చేశానని ఆశ చూపించి వంచన చేస్తున్నావు?

తనెందుకింత అధైర్య పడిపోతున్నది? భగవంతుడు ప్రసాదించిన జీవితమిదేనా?"

"ఎవరికీ రాలేనిదేదీ నాకు రాలేదుకదా? నాలాటి దుర్భాగ్యురాలెందరు లేరు? వాళ్ళ వాళ్ళ కర్మ వారిది. తన పాపాన్ని ఎవరూ పంచుకోలేరు!" అంటూ తనని తనే ఓదార్చుకుంది.

అద్దంలోని ప్రతిబింబం శోకపు ముద్దలా తయారయింది.

"పోస్ట్!"-చిన్న అలలను వెనకనుంచి వచ్చిన పెద్ద అల మింగేసినట్టు-ఆ పిలుపు ఆమె ఆలోచనలను మింగేసింది. ఆత్రంగా వచ్చి పోస్టుమాన్ విసిరిపోయిన కవరును తీసుకున్నది. చదవగానే ఆమె గుండె హఠాత్తుగా గతుక్కుమన్నది. చూడక సర్పం తొక్కినదానిలా వెనుక్కుపోయింది. దడ దడ కొట్టుకో వొచ్చిన గుండెలు ఎంతకీ నిలకడకి రాలేదు. నుదటిపై చిరుచెమటలు పట్టినవి.

నిబ్బరంగా చదవడం ఆమె వశం కాలేదు. పట్టుతప్పినవుత్తరం నేలనుపడిపోయింది. కొంచం నేపయినాక మళ్ళీ ఆ కాగితాన్ని అందుకొని పూర్తిగా చదివింది. అంతా అవగాహన మయినాక సందేహం లేదని గ్రహించి శిలా మారింది. స్థాణువులా నిలబడిన సరోజ, మామగారి రాకతో చక చకా వెళ్ళిపోవాలనుకొన్నది అనుకున్నట్టు కాలేదు.

మామయ్య వసారాలోకి వచ్చేశాడు. తన చేతిలోని వుత్తరాన్ని చూశాడు "ఎవరు వ్రాసింది" అడిగారు.

మీ అబ్బాయి "ప్రసాద్" అని చెప్పి కాగితాన్ని అతని చేతిలో పడేసి వేగంతో మేడమెట్లెక్కి వెళ్ళిపోయింది.

ప్రసాద్‌నుంచి ఉత్తరం వచ్చిన సంతోషంతో - కోడలెందుకు అలా పిచ్చిదానిలా వెళ్ళిపోయిందో ఆయన చూడలేదు.

'ఎన్ని రోజులు గడచిపోయాయి? ప్రసాద్ ఒక కాగితం ముక్కయినా రాయడని నిర్ణయించేసుకున్నాను ... కాని ... ఎంతైనా వాడు నా కొడుకు కదా?'

## నిన్నటి సన్నని వర్షం

నెమ్మద
కత్తి కోతలా
నింగి నుండి నేలకు
ఆగి, ఆగి రాలుతున్నాయి,
ఆకాశపు కన్నీళ్ళు!
ఉండి, ఉండి ఒక్కసారి
ఉక్కిరి, బిక్కిరి చేస్తోంది
ఉరుము లేని వరం!
పెరుగుతున్న, పాప బీజాలను,
కీలలను, జ్వాలలను,
జడివానతో తుడిచేస్తోంది!
సడి లేని సుడిగాలితో
పొడి చేస్తోంది!
పులు కడిగిన ముత్యంలా,
మలినం వీడిన అద్దంలా,
మంచివాడి మనసు - లాగా -
మారని ఈ లోకాన్ని మార్చాలని,
విశ్వ ప్రయత్నం చేస్తోంది!
విచారంగా కన్నీళ్ళు కారుస్తోంది!

— వై. ఎల్. ఎస్. శాస్త్రి

శ్రీనివాసయ్యకు కొడుకుపైన అభిమానం నిండి వచ్చినది. జీవితంలో అతనేమీ కోడుకోలేదు. కొడుకులు ఆరోగ్యంగా, సౌఖ్యంగా వున్నపుడే తను కన్నుమూసుకోవాలన్నదే అతని అభీష్టం.

భగవంతుడు దాన్నికూడా ఇవ్వలేకపోయాడు. కళ్ళెదుడుగనే రవి వింఘ ప్రాణాలు వొదులుకున్నాడు. ప్రసాద్ దూర దేశాలకు వెళ్ళిపోయాడు.

"తను మళ్ళీ వస్తానో! లేదో! సరిగ్గా చెప్పలే"నని లెటర్ రాసిన తరువాత వాడు రానేరాడని భావించారు. తను అనుకొన్న దానికి వ్యతిరేకంగా విదేశాలనుంచి ప్రసాద్ విమానం దిగివస్తాడు. తన కళ్ళను తనే నమ్మలేదు. మరీ మరీ చదివాడు ఆ వుత్తరం.

జీవిత మంతా ఏడుపే మిగులుతుందని తలచి, పాడు జీవితాన్ని గడిపే దెలా అని యోచించి సతమత మయిన ఆయనకు అనుకోకుండా ఎండిపోయిన భూమిపై వర్షం కురిసినట్టు అయినది.

లోనికి వెళ్ళిన సరోజ మనసారా ఏడ్చింది. కిటికీ చువ్వలు పట్టుకొన్న ఆమెచేతులు వణికినవి. కళ్ళలో అవ్యక్తమైన భీతి, ఆవేశం కలిగాయి.

అస్తమిస్తున్న సూర్యుని కిరణాలు కిటికీలో నిలిచిన ఆమె మొహంమీద పడి ఆమె కళ్ళు వర్షిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తూంది.

కొత్తదనం పోగొట్టుకున్న పువ్వులా మొహం వాడిపోయింది. ఆవేదనతో ఆత్మ, మనస్సు వేగిపోయింది.

తను కోరిన అల్ప సుఖాన్నికూడా లేకుండాచేసి- సంసార జీవనం చవిచూపించాలి. మళ్ళీ మోసం చేసి ఆ జీవితాన్ని ఎండమావి చేసిన భగవంతుడి మీద రోషం వచ్చింది.


ఈ అర్థంలేని, సుఖంలేని, శిక్షమైన బ్రతుకు బ్రతికేకన్నా చచ్చిపోయేది మేలు, యిలా అనుకున్నది. చచ్చిపోయిన భర్త భావ చిత్రం ఎదురుగా కన్పించింది.

కట్టలు తెగిన సముద్రంలా కన్నీళ్ళు ప్రవాహంగా జారిపోయినవి. అలా జారిన కన్నీళ్ళన్నీ వక్షస్థలంపై పడి పైటచెంగును తడిపి ఇంకిపోయినవి.

చని పోవాలన్న భావనతో నా మనసెందుకిలా మారిపోయె? తను ఇంకా బ్రతకాలని కోరుతున్నదా? ఆ నాడే రవి అస్తమించిన నాడే- తనూ చచ్చిపోవలసింది...ఏం సాధించాలని బ్రతికాను? ... ప్రసాద్ ముందు ఎలా తిరగగలను? అతనేమనుకుంటాడు?...ప్రసాద్ ఇంటికి రాక మునుపే ఎవ్వరికీ కనబడని లోకానికి వెళ్ళిపోవాలి. నిష్ప్రయోజనమైన, సంతృప్తి లేని ఈ జీవితం వదిలి-దూరం...ఇంకా...దూరం వెళ్ళిపోవాలి.

హోరున వీచిన గాలికి ఆమె కళ్ళలోకి మట్టి పడింది-అప్పుడే చీకటి పడింది.

ఆలోచనా క్రమం తప్పింది.




స్విచ్ ఆన్ చేసింది. చీకటి క్రమ్మిన ఇల్లంతా వెలుగుతో నిండిపోయింది. ఇంట్లో ఎవరూ లేరు. ప్రసాద్ రాకున్న సంగతిని స్నేహితులతో చెప్పకోడానికి మామయ్య వెళ్ళిపోయాడు.

విచారంగా వెళ్ళి తన పెట్టె తీసి ఏదో వెతికింది. వెతుకుతున్న వస్తువు దొరికింది. భారమయిన హృదయంతో, వణుకుతున్న చేతులతో - ఆ కాగితాన్ని విప్పింది. —

ఎన్ని ఉత్తరాలు! ... "సరోజా! దేవతా! రాణీ!!" విధవిధాలుగా సంబోధించి వ్రాసినవి!

"నేను విదేశాలకు వెళ్ళిపోతే నిన్ను మరచి పోతాననీ, ఇక రాననీ నీవు భయపడతావు కదా? ఇకపైన ఆ భయాన్ని దగ్గరకు రానీకు - నీ హృదయం చాల మృదువు. అందుకే నిన్ను భీతి త్వరలో ఆవరించుకుంటుంది.

ఈ రెండేళ్ళు పూర్తి కాగానే రెక్కలు కట్టుకుని వచ్చి నీ ముందు వాలుతాను. ఎప్పటికి ముగిసి పోతుందా ఈ రెండేళ్ళు అని రోజులు గడుపుతాను.."

అక్షరాలపైన రెండు కన్నీటి బొట్లుపడి చెదిరి పోయాయి... నిట్టూర్పు సూక్షకొంటూ చదవసాగింది.

"నీ ఉత్తరం చేరింది. నీ వంత బెంగపెట్టుకోకు- నాకుకూడా క్షణక్షణానికి తలపుకువస్తావు. ఇంకెన్నిరోజులు?... మీనాన్నగారికి ధైర్యంగా వుండమని చెప్పు. నాకు మీ ఇంట్లో చోటిచ్చి... అంత సహాయం చేశారుకదా... మీ మేలు ఎప్పటికీ మరవను...

ఇక్కడ నాకు ఒక స్నేహితురాలు దొరికింది. అంతె తప్పుగా భావించుకోకు- నీ పరిచయంకూడా ఆమెకు చేశాను. నీకు నమస్కారములు చెప్పమని తెలిపింది."

ఇలాంటి-ఉత్తరాలు ఎన్నో?

సరోజ నిరాశ నిస్పృహాలతో క్రుంగిపోయింది. రానురాను ఉత్తరాల్లో తనక్షేమమొకటి వ్రాసేవాడు. తను ఎన్నెన్ని విషయాలు నింది సుదీర్ఘమైన ఉత్తరాలు రాసినా అతడుమాత్రం పొడిగా రెండుసాదు వ్రాసేవాడు, తర్వాత ఒక ఏడాది ఉత్తరాల రాకపోకలు జరిగాయి...ఆపైన...ఆపైన... కసితో వాటిని చిర్రున చించివారేసింది. ఎగిరిపోయిన కాగితం ముక్కల్లాగే తన జీవితమూ ముక్కలూ, చెక్కలుగా చిరిగిపోయిందని నిట్టూర్చింది....

చిరిగిపోయిన ఒక్కొక్క కాగితం ముక్కా ఒక్కొక్క పాత స్మృతులను జ్ఞాపకంతెస్తున్నాయి.

చదివే రోజుల్లో..."కొత్త చెరువు".. తీరాన్ని..

"సాగరశ్యామలమయిన రంగుచీర నీకు ఒప్పుతుంది... ఆ నల్లచీర నాకు నచ్చదు, ఆ చీరకట్టుకుంటే శోకదేవతలా అగుపిస్తావు... నీ చేతులకు బంగారు వన్నెగాజులు బావుంటాయి... సుందరమయిన నీలవేణికి- ఈ డేలియా ఫ్లవర్ అలంకారం"

ఒకటి కాదు ... వందలు ... ఎన్ని వందల మాటల బహుమతులు! అవన్నీ మళ్ళీ సరోజ చెవిలో మారుమ్రోగాయి, అంతా కలలావుంది..

ఆ రోజుల్లో ప్రసాద్‌తో తనకు పరిచయం అయింది ... అది రాను రానూ ప్రేమగా మారి,

కరి నొకరు హృదయాలను అర్పించుకున్నారు... తను పై చదువులకు విదేశాలకు వెళ్ళిపోవడం - ప్రసాద్‌కి ఎడబాటు కలగడం అంతా లీలగా జరిగిపోయింది. తరువాత నాన్నగారు తనకు సంబంధాలు చూస్తుంటే స్త్రీ సహజ మయిన సిగ్గుతో ఎదురు చెప్పలేకపోయింది ... అంతా తమాషాగా జరిగిపోయింది. తనకు ప్రసాద్ అన్నయ్య 'రవి' తోనే వివాహం జరగడం - తర్వాత ప్రసాద్ అతని తమ్ముడని తెలియగానే తానుపడిన ఆవేదన వర్ణనాతీతం.

ప్రసాద్ ఏవో కారణాలవల్ల పెళ్ళికి రాలేక పోయాడు.

ఆ విధంగా తమ ప్రణయం ముగిసింది —

వీటిని మరచిపోగలదా?

'మరచిపోయాను ... మరువలేక పోయుంటే రవితో ఇన్నాళ్ళ కాపురం ఎలా గడిచింది? దాన్ని గోపి రాకతో మరచిపోయానా? లేక రవి ప్రేమ నిండిన ఆత్మీయ భావంతో మరచానా?'

'— బాబు పరలోక యాత్ర వెళ్ళాడు. బాబు ననుసరించాడు రవి... ఎంగిలి నైవేద్యాన్ని రవికి అర్పించినందుకే నాకీ శిక్ష...'


ఎంత ఆపుకొన్నా ఆగలేదు ఏడ్పు...

మళ్ళీ ఏవో జ్ఞాపకాలు ముసురుకొన్నాయి...

నాకూ, ప్రసాద్‌కూ మధ్యన విరిచిన ఉక్కుతెర సడలిపోయింది. ఈ స్థితిలో నేను ప్రసాద్ కంట బడటానికి ఇష్టంలేదు. ప్రసాద్ వచ్చాక ఎలాగైనా మా వెనుకటి అనుబంధం మావయ్యకు తెలియ

# ఫగ్ఫూర్ ఆత్మ

ఉర్దూ : మఖ్దూం మొహియుద్దీన్
తెలుగు : గజ్జల మల్లారెడ్డి



చక్రవర్తుల ముద్దుబిడ్డ
విధ్వంసాల ఆత్మ
మృత్యువుకు సహచరి
శ్మశానాంగణ విహారిణి
దారిద్ర్యం మూర్ఖత్వాల
తఖ్తునెక్కిన మహారాణి
వంది మాగధులైన
పూజార్ల కైవారాలతో
ఆ కారునల్లని కాళరాత్రి
ఆ వల్లకాటి కటికచీకటి
అమాంతంగా నాయింట్లోకి
అట్టహాసాలతో చొరబడింది
ఆడుతూ గంతులేస్తూ
ఆర్భాటం సాగిస్తూ
నా సుఖశాంతుల్ని
నలిపి జేబుల్లో నింపుకుంటూ
బాధల అరిష్టాల పతాకాన్ని
పైపైకి ఎగరేస్తూ
ముసిముసిగా కసికసిగా
నవ్వుతూ, త్రుళ్ళుతూ
పదఘట్టనలతో హృదయాలను
బదాబదలుచేస్తూ
నెత్తురు పీల్చుకొని
తూగుతూ తూలుతూ
మాటిమాటికి మృత్యువుతో
సవాల్ చేస్తూంది!
ఓ నా సహచరీ! సహయాత్రిణీ!
నా దగ్గరలేని మారణాస్త్రాలు
నీ తూణీరంలో ఏమున్నవి?
నావద్దలేని అరిష్టాలు ఆపదలు
నీలో ఏమున్నాయి?

ఈ భూలోకంలోని ఆకలి
నన్ను పెంచిపోషించలేదా?
ప్రపంచం వీపుమీద
భయంకరమైన రాచపుండును

కాదా నేను?
చూడుమరి నేనెవరినో?
ఫగ్ఫూర్ ఆత్మను!

ఫగ్ఫూర్ : ప్రాచీన చైనా చక్రవర్తుల బిరుదు

వచ్చు. అప్పుడు ఇలాంటిమాటలు త్వరలో ఊరంతా అలుముకుంటాయి ... అప్పుడు నాకు సమాజంలో ఆదరణలేదు; స్థానం లేదు ... బ్రతికే దెలా ?

ప్రసాద్‌తన ఆంగ్లభార్యను తీసుకురావొచ్చును. అయ్యో ... ప్రసాద్ ఎందుకు వస్తాడు ... నన్ను చంపడానికి ? అతను వస్తాడన్న సంగతే చిత్రవధ చేస్తుంది ... అయిన వాళ్ళనుండి దూరం వెళ్ళిపోవాలి... ఎక్కడికి ? నాకు ఎవరున్నారని ?...

"అమ్మా...నాన్న..." ఈ మొహంతో ? ... లేదు...పోయేదాన్ని అయివుంటే రవి నన్ను వీడిపోయిన నాడే వెళ్ళేదాన్ని...అనాడు నాకు ఎంత ప్రాధేయ పడలేదు నన్ను రమ్మని ! నేను ఇక్కడే ఏదో సాధించే దానిలా, నా గమ్యం ఇక్కడే అన్న భావంతో...ఆనాడు వెళ్ళలేకపోయాను... ఈనాడు వెళ్ళాలా ! మామయ్య ఏమనుకుంటారు ! ... అతనికి మాత్రం ఎవరున్నారని ? అతని సౌఖ్యం ఎవరు చూసుకుంటారని ? ...నేనే వెళ్ళిపోతే దిక్కుదిక్కు మంటూ వుండగలరా ? ..." అంటూ మనసేమిరా ఒప్పుకోలేదు...ఈనాడు వెళ్ళిపోతె ఎవరు చూసుకుంటారు ?

ప్రసాద్ భార్య ఆంగ్ల యువతి ! చూసుకోగలదా ? ... నేను వెళ్ళిపోయాక ఏమైనా కాని... నాకే బ్రతకడానికి బరువయినపుడు-మరొకరి సంగతెందుకు ?

తనంటే ఆయనకెంత ప్రీతి ? నన్ను ఒక్క దేవతలాగే మెచ్చుకొంటారు. స్నేహితులకు చెప్తూ ఎంత గర్విస్తారు ? తనకు కూతురు లేని లోటు తీర్చిందని...మంచికే మారు పేరని !

"దీపం వెలిగించవమ్మా వసారాలో చీకటవుతున్నది." అన్న శ్రీనివాసయ్య మాటలకు సరోజ యోచనా తరంగాలు చెదిరిపోయాయి.

హడావుడిగా లేచి లైట్ వేసింది.

పాలిపోయిన ముఖాన్ని చూసి ఆయనకు అనుమానం వేసింది. "ఎం దు క మ్మా ... అలా వున్నావు ?" అని అడిగినా, ఏం లేదంటూ మాటలు తేలించింది.

సరోజ చేసే పనిలో, మాటల్లో ఉపేక్ష. విసుగు. నిర్లక్ష్యం చూసి శ్రీనివాసయ్య "రవి జ్ఞాపకమొచ్చాడు కామోసు" అనుకొని. —

"వెనుకటిదంతా మరచిపోవాలి...మరిచిపోతేనే మనము, మానవులుగా బ్రతకడం సాధ్యం. ఇంత చదివిన, తెలివైన దానివి, నువ్వే నిరాశా వాదివి అయిపోతే ఎలాగమ్మా !" అని సరోజను ఓదార్చారు.

"వెనుకటిదంతా మరచి పోవాలి" అన్న మాటలు ఆమె హృదయానికి శల్యంలా తగిలాయి. "వెనుకటి విషయాలన్నీ వారికి తెలుసునా ? ... ఎవ్వరు చెప్పారు ? - వారికి తెలియకమునుపే నేను చచ్చిపోవాలనుకొన్నాను" అని అనుకున్నది.

ఏ పనిలో నిమగ్నమయినా ఏ మూలనో ఏదో ఆలోచిస్తూనే వున్నది.

మెదడంతా మొద్దుబారిపోయింది.

ప్రసాదు వచ్చేరోజులు సామీప్యం అవుతున్న కొద్దీ సరోజ యోచనలు పరుగులు తీసేవి.

మామయ్య ఎవరితోనో చెప్తున్నారు. "విమానం నుంచి బెంగుళూరులోదిగి రేపు రాత్రి తొమ్మిదికి ఇక్కడకు వస్తాడు" అని సంతోషంతో.


"అక్కడే ఒకదాన్ని పెళ్ళి చేసుకున్నాడట అదికని తీసుకువస్తాడా ?" ఎవరోవేసిన ఆప్రశ్నతో ఆయనకు సిగ్గనిపించింది.

"ఏమో అదంతా రాయలేదు." అని చెబుతూ మాట మార్చేరారు.

"అపిల్ళకు బాగా లావెక్కివుంటాడు. అందరూ అంతే ఇక్కడివారు, అక్కడకు పోతె మారిపోతారట"-ఇంకా ప్రసాద్‌గురించిన సుందరమైన ఊహల్లుసంటూ ఆనందంలో బిక్కమైపోయాడు శ్రీనివాసయ్య.

రాత్రి గడిచింది. రేపు అనుకొనేనాడు వుదయించింది ! పండుగవంట చెయ్యమని చెప్పి వెళ్ళిపోయాడు శ్రీనివాసయ్య.

ఆ సక్తిలేక, హృదయాన్ని కుదటపరచలేక నిస్పృహతో ఎంతోసేపు గడిచింది. అధైర్యంతో




తను ఏమీ చేయలేనని గుండె నిబ్బరం తెచ్చుకున్నది.

ఉత్తి చేతులతోనే గేటుదాకా వెళ్ళింది. వెనక నుంచి ఎవరో పిలిచిన అనుభూతి చెంది, వెనక్కు చూస్తే ఏమీ లేదు.

ఆమె మనస్సు ఒక ఉయ్యాలలాగా తయారయినది.

అడుగు వెనక్కూ, ముందుకూ వేయడానికి సాధ్యం కాలేదు.

మనసు తన్నిన బంతిలా దొర్లిపోతోంది.

* * *

జన సమర్థంలేని - ఆ రోడ్డుమీద అడుగు పెట్టడానికే చోటులేదు ! అంతా నీళ్ళతో నిండిపోయింది. ఇంకా సన్నగా వాన పడుతూనేవున్నది. రోడ్డంతా గుంతలతో నిండినది. బురదతో మిళితమైన ఆ నీళ్ళలో నడిచేందికి వీలులేకపోయినా ఎలాగో వీలు చేసుకొంటూ నడిచి వచ్చేశారు.

ప్రసాద్ అతని భార్య. శ్రీనివాసయ్య.

చుట్టూ ఎత్తైన కాంపౌండు. మధ్యలో రంగు రంగులైన గోడలతో నిర్మించిన అందమైన భవంతి వాకిట్లోనే సుస్వాగతం పలికే సన్నజాజి ! చీకటి అలుముకొన్న వేళలోనూ చంద్రుడి కాంతికి తళతళ లాడే ఆ ఇల్లును చూసి "ఎక్సలెంట్" అనుకొంది బెట్టీ.

వదిన చిరునవ్వుతో స్వాగత మిస్తుందని తలంచిన ప్రసాద్‌కు విస్మయమేసింది, మళ్ళీ-అన్నగారు చనిపోయిన విచారంలో ఎలా సంతోషంగా వుండగలదు ?" అని అనుకున్నాడు.

తలుపులు దగ్గరకు వేసివున్నాయి. చుట్టూ కటిక చీకటి. మేడపైన మసకగా వెలుగుతున్న ఒక్క దీపం వెలుగు తప్ప యింకేమి లేదు !

ఇంతరాత్రివేళ సరోజ యెక్కడికి పోయి వుంటుంది ?-అనుమానంతో శ్రీనివాసయ్యతలుపులు తోసి లైటువేసి లోనికి వెళ్ళాడు. అతని వెనకాలే వస్తున్న బెట్టీ ప్రసాద్‌ని అడిగింది. "ఎవ్వరూ లేరా ?" అని.

వచ్చీరాని తెలుగుభాషలో అడిగినందుకు అతడూ తెలుగులోనే జవాబిచ్చాడు.—"వున్నారు. మా వదిన" అని.

అన్నయ్యేమో పోయాడు...వదిన ఆవిచారంతో కృంగిపోతూందని అని ఆలోచిస్తూతండ్రిని అనుసరించాడు, తను మొదటి నివాసం చేసిన ఇల్లే అయినా నడకలో ఏదో తడబడి శ్రీనివాసయ్య అంతులేని సంశయంతో గబగబ మేడమెట్లెక్కి గదిలోకి వెళ్ళాడు...

పడకపైన సరోజ మూలుగుతూ దొర్లుతుంది. ఆమె ముఖంలో ఆవేదనా... కనబడుతున్నది.

శ్రీనివాసయ్య అయోమయంగా అలాగే నిలబడ్డాడు. "ప్రసాద్ !" అని గావుకేకవేశాడు.

ఇంతలో ఏమైందా అని ఒకసారికి రెండేసి మెట్లెక్కి పైకి వచ్చాడు ప్రసాద్- దుర్భరమయిన ఆ దృశ్యం చూసి అతని హృదయం కలుక్కుమంది.

"ఏమైనదమ్మా... !" అంటూ శ్రీనివాసయ్య కంగారుపడిన కరంతో ఆవిశమంచంవద్దచేరాడు.

మాటల సవ్వడికి, మెట్లెక్కిన చప్పుడికీ, ప్రసాద్ వచ్చాడని గ్రహించిన సరోజ-

"అబ్బ ! వచ్చేశాడా ప్రసాద్ ! నా వద్దకువచ్చేలోగా నేను కళ్లుమూసుకోవాలి.. మూసుకుంటాను !...హృదయంలో భరించరాని బాధ...ఆః ...వాళ్లు వచ్చేసినలావుంది... ఎందుకింకా ఊపిరి ఆడుతోంది ! ఇంత బాధపడుతున్నానుగదా ?... ఆ వ్యజం ఏమీ పనిచేయలేదా ?... నేనింకా బ్రతికేవున్నానుగదా !" అని అనుకున్నది.

ఒక్కసారి ప్రసాద్‌ని చూచి చచ్చిపోవాలి... తను ప్రేమించిన వ్యక్తేనా ? లేక వేరా ? చూడాలి ...అదుగో వచ్చేసినట్టున్నాడు...అని ఒక కోర్కె పీడిస్తుంది.

కళ్ళారా చూసింది !

అలాగే కళ్ళప్పగించి ప్రసాద్‌ని చూస్తూ ప్రతి

(మిగతా 48 వ పేజీలో)

# పుస్తక పరిచయం

## మన శీనయ్య

[నవల]

వెల : రు. 3-00

పెండూరు సుబ్బారావు

నవోదయా పబ్లిషర్స్, విజయవాడ-2.

శీనయ్య మనవాడేమిటని పాఠకులు ఆశ్చర్య పడక్కర్లేదు. శీనయ్య మన తెలుగువాడు. కట్టె తెలుగువాడు. అంతేకాదు. శీనయ్య మన మధ్య తరగతివాడు. కాబట్టి శీనయ్యని మధ్య తరగతివాళ్ళు 'మన శీనయ్య' అని పిలుచుకోవచ్చు.

టూకీగా చెప్పడానికి 'మన శీనయ్య' లో ఇతి వృత్తమేమీలేదు. ఉన్నదల్లా జీవిత చిత్రణ. మధ్య తరగతి జీవితాన్ని అద్దంపట్టి చూపాడు ఇందులో రచయిత.

జీవితానికి వాస్తవచిత్రణ ఇవ్వడ మొక్కటే కాదు మంచి నవల గొప్పతనం. జీవితాన్ని వాస్తవంగా చిత్రించవచ్చు. జీవితంలో వున్న కష్టాల్ని బాధల్ని విస్తృతంగా చూపి పాఠకుడి హృదయం ద్రవీభూతం చేయవచ్చు. కాని జీవితంలోని విషాదాన్ని హాస్యంతో చిత్రించడమున్నదే అది చాలా కష్టసాధ్యమైనపని. అది అందరివల్లాకాదు. అది ఈ నవలలో మనకి అడుగడుగునా కనిపిస్తుంది. లైటర్ వేన్‌లో రాసినట్లనిపించే సీరియస్ స్టఫ్ ఇందులో కనిపిస్తుంది.

మధ్యతరగతివాడి సమస్యలన్నీ ఇందులో వున్నాయి. చదువులు, పెళ్ళి సంబంధాలు, పెళ్ళిళ్ళు, ఉద్యోగాలు, గృహచ్ఛిద్రాలు, రోగాలు - ఈ సమస్యలతో మధ్యతరగతివాడు ఎలాంటి అవస్థలు పడతాడో - హాస్య ధోరణిలో చెప్పి నవ్విస్తుంది నవల. హాస్యంలో అంతర్లీనంగా వున్న విషాదాన్ని గురించి ఆలోచిస్తేమటుకు పాఠకుడి హృదయం కరుణ రసంతో నిండిపోతుంది.

రచయితకు నవలా శిల్పం బాగా తెలుసునన్నదంలో సందేహంలేదు. కాని ఒకటి రెండు చోట్ల శిల్ప సంబంధమైన లోపాలున్నవి.

శీనయ్య సాంసారిక జీవితంతో కథ మొదలవుతుంది. ఆ తర్వాత శీనయ్య బాల్యం, చదువు, పెళ్ళి సంబంధాలు, పెళ్ళి ఇవన్నీ వస్తాయి. అందువల్ల శీనయ్య సంసారంతో కథ మొదలు కావడంవల్ల సస్పెన్సు కొంచెం తగ్గింది.

కళాకారుడికి సంయమనం ముఖ్యం. తెలిసిన విషయాలన్నీ నవలలో ఇరికించాలని తాపత్రయ పడితే, నవలా పరిమాణం పెరుగుతుందేమో కానీ సూటిదనం లోపిస్తుంది. ఈ రచయితకు మంచి సంయమనం వుంది. కాని ఒక్క చోట మట్టుకు దాన్ని వదులుకున్నారు. అవసరం లేని నాటకాల్ని గురించి. చదవడానికి విసుగని పించనిదే అయినా, చాలా పేజీలు నింపాడు. తర్వాత వచ్చే శీనయ్య సినీ జీవితానికి శీనయ్యకు నాటకాలతో పరిచయముండేటంత అవసరమే. కాలేజీ జీవితంలో శీనయ్య డ్రమెటిక్ అసోషియేషన్ సెక్రటరీగా ఎన్నికకావడం చెప్తాడు. ఇంతమాత్రం చాలు. ముందు రాసింది అనవసరమే.

ఏమైనా మన శీనయ్య చాలా మంచి నవల. ఇట్లాంటి మంచి నవలలు ఎన్ని వచ్చినా మంచిదే.

— సాయం జయరాం

## పంచిత

(40 వ పేజీ తరువాయి)

మెలా వ్యక్తిపోయింది.

"ఒంట్లో బాగులేదావదినా?" అంటూ ప్రసాద్ దగ్గరకు వచ్చాడు. ఆ కంఠం, ఆ రూపం, ఆ పిలుపు, ఆ ప్రాపు తానేకాదు. తన వలపును అర్పించిన ప్రకాష్ కాదు...

ఛీఛీ! ఎంత అన్యాయం చేసుకున్నాను? నన్ను ఒక్కసారైనా చూడని మరది ఎంత ఆప్యాయంగా పలకరించాడు? ...ఆమెనా దగ్గరకు వస్తూంది.

"హాలిడేస్ తీసుకున్నదిలా వున్నది...ఆ కళ్ళు చూడండి..." అన్నాయన, ప్రశాంతంగా ఆట్టే భర్తతో చెప్పింది.

అన్నాడే సరోజా కళ్ళ నీలిగా ... ఒళ్ళు చల్లగా అయిపోయింది.

వేసారి ముఖంలో కనబడుతున్న మార్పు. చెమటలూ, చూసి అందరూ తెలుసుకున్నారు.

అనూహ్యమైన, హఠాత్తుగా జరిగిన సంఘటనకు, కంపించి పోతూ డాక్టరు వద్దకు శ్రీనివాసయ్య పరుగెట్టుతూ వెళ్ళాడు.

"ఏమిటీ? వైపరీత్యం భగవంతుడా!" అంటూ చింతాక్రాంతంగా వున్న ప్రకాష్ మొహంలో విచార రేఖలు అలుముకున్నాయి.

"అక్కా ఏమయినది?" అని వెళ్ళి సరోజ చేయి పట్టుకొన్నది అప్యాయంగా.

నవ్వడానికి ప్రయత్నించింది సరోజా.

"ఎంతమంచిది ఈ అమ్మాయి! ఇంత మంచి వారిని విడిచి వెళుతున్నానా...యిలాంటి చోటా? లేదు...లేదు...నాకు ప్రపంచములో స్థానంలేదు.. ఎక్కడ వుందో అక్కడికి పోతాను!..." అని అనుకొంటూ ఇరువురిని కళ్ళారా చూస్తూ సరోజ ప్రాణం అనంత వాయువులో కలిసిపోయింది.

పెదవులపై మందహాసం వికసించినట్టుగానే నిలిచిపోయింది. చివరకి హంస ఎగిరిపోనే పోయింది.

☆

## వసుంధర మందహాసం

( వ పేజీ తరువాయి)

పిలుపు వచ్చేసరికి రామంకి, లోపలికి వెళ్ళిన అతడికి ఆఫీసర్ కంగ్రాట్స్ చెప్పాడు. ఆశ్చర్యపోతుండగా వినిపించాడు. వార్త "ఆఫీస్‌లో చాలా రోజులనుంచి వేకెంట్‌గా ఉన్న తన అసిస్టెంట్ పోస్ట్‌కి రామంని ప్రమోట్ చేశారని. "దానికి కారణం మొన్న క్రిష్ణాపురం పెద్దమనిషి వేషంలో వచ్చి వెళ్ళిన సి. ఐ. డి. ఆఫీసర్ రిపోర్టు" అని. రామం విజయ గర్వంతో ఠీవిగా నడిచాడు. ఇవతలికి. ఈసారి వసుంధర ఎలా నవ్వుతుందో చూద్దామని. ఆమె సీట్ ఖాళీగా ఉంది. కొంచెం నిరుత్సాహ పడ్డాడు.

మర్నాడు వసుంధర రాలేదు. సిక్‌లీవ్ పంపింది.

తర్వాత పది రోజులూ రామం తను వసుంధరకివ్వాల్సిన వార్నింగ్ రోజూ పది సార్లు చొప్పున నెమరువేసి పదసార్లు రిహార్సల్సు వేసుకున్నాడు. ఒక్కసారి ఆమె తిరిగి వచ్చేవరకూ ఆగితే తనకి ఆగ్రహం ఉధృతం తగ్గిపోతుందేమో నని వీలైతే ఆమెని చూడానికి వెళ్ళే రాధతో వెళ్ళి మరీ వార్నింగ్ ఇద్దామనుకున్నాడు. ఆఖరికి పదకొండో రోజు వసుంధర వచ్చి రాధతో కూర్చుని ఉందని విన్నాడు. హడావిడిగా డైలాగ్స్ సిద్ధం చేసుకుని రాధ రాబోతున్న విపత్తు ఊహించి భయపడుతూ నిలబడ్డది. వసుంధర మాత్రం నీరసంగా ఉన్నా వెలిగిపోతున్న మొహంతో "కంగ్రాచ్యులేషన్స్ అండీ! ప్రమోషన్ వచ్చిందటగా" అన్నది. కరిగి నీరై 'థేంక్స్' చెప్పి ఇంక అక్కడ నిలబడలేక వచ్చేసాడు. తనకి ఎందుకింత మెత్తవాడై పోతున్నాడో అతనికి తల బద్దలుకొట్టుకున్నా బోధపడలేదు.

తర్వాతెప్పుడో రాధ "ఆవేళ విలన్‌లా వచ్చి వాడిని వసుంధర కంగ్రాట్స్ చెప్పగానే చల్లబడి పోయారేం" అని నవ్వుతూ అడిగిన ప్రశ్నకి "అని సరేగాని ఆ అమ్మాయి అంతలా చిక్కిపోయిందని టానిక్‌లు ఏమైనా తీసుకుంటున్నదా" అని అడుగుతున్నాడు రామం.

"ముందు నా ప్రశ్నకు జవాబు చెప్పండి" రెట్టించి రాధ.

రామం మాటాడలేదు.

"నే చెప్తనా" అంది రాధ. ఆమె చెప్పిన విషయం వినగానే రామారావు విస్తుపోయాడు. ఇన్నాళ్ళు తన కా విషయం తట్టనందుకు ఆశ్చర్యంగా తనను తిట్టుకున్నాడు. యూనివర్సిటీ రోజుల్లో మెరిట్ స్కాలర్‌షిప్ విలువ ఎంతో తెలుసుకున్నాడు.

మర్నాటినుంచి వసుంధర నిలువెల్లా మందహాసం అతనికి వెన్నెలంత చల్లగా హాయిగా తోచి అందంగా ఉన్నదనిపించింది.

అంత మాత్రాన రాధ చెప్పిన విషయమేమిటో ఇంకో వ్యక్తికి తెలియదనుకొని మరి మీరు నేరుగా రాయడానికి తికమకపడకండి వసుంధర రాధకి వివరిస్తుంది.

★

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada